ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప జిల్లా వార్తలు
శనివారం 16 ఆగస్టు 2025


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్, కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్, తదితరులు


మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్


గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ




మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న పోలీసులు


అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కడప.. ప్రగతికి గడప

- సంక్షేమం, అభివృద్ధితో ముందుకు..
- 79వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి ఎన్ఎండీ ఫరూక్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కడప, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తూ కడపను ప్రగతికి గడపగా మారుస్తాం.. అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శుక్రవారం ఆయన పోలీస్ పరేడ్ గ్రౌండులో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. సూపర్‌సిక్స్‌లో భాగంగా దీపం-2 పథకం ద్వారా ఏడాదికి 3ఉచిత సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో 3,82,802 కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. తల్లికివందనం జిల్లాలో 2,72,397 మంది తల్లుల ఖాతాల్లో రూ.354.12 కోట్లు జమ చేశామన్నారు. మెగా డీఎస్సీ ద్వారాల్లో 252 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అవుతాయన్నారు. చేనత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

వేగవంతంగా రహదారుల నిర్మాణం

జిల్లాలో ఎన్‌హెచ్ 67 హుబ్లీ-క్రిష్ణపట్నం ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా 627 కి.మీ ఫోర్‌లైన్స్ రహదారి నిర్మాణం వేగవంతంగా సాగుతోందన్నారు. ఇందులో భాగంగా మైదుకూరును బద్వేలు వరకు భారత్ మాల సర్వజన పథకం ద్వారా రూ.1063.73 కోట్ల వ్యయంతో 45.16కి.మీ రహదారి నిర్మాణ పనులు చివరిదశకు చేరుకున్నాయన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.242.92 కోట్ల వ్యయంతో 44 రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు.

సోలార్ వెలుగులు

సున్నపురాళ్లపల్లె వద్ద జేఎస్‌డబ్ల్యూ ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులు మొదలు పెడుతుందన్నారు. రాయలసీమ స్టీలుప్లాంటును 2028నాటికి మొదటి ఫేజ్ పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడను రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా 876 గృహాలకు 3,227.70 కిలోవాట్ల సోలార్‌పవర్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు.

84,830 ఎకరాల ఆయకట్టుకు నీరు

ఎత్తిపోతల పథకం ద్వారా యురేనియం ప్రభావిత గ్రామపరిధిలో పదివేల ఎకరాల్లో కొత్త ఆయకట్టును స్థిరీకరిస్తున్నామని తెలిపారు. చిత్రావతి కుడికాల్వ ద్వారా 15వేల ఎకరాల ఆయకట్టు అభివృద్ధి, ఎర్రబల్లె ఎత్తిపోతల పథకం పనులు చేపడుతున్నాం అన్నారు. తెలుగుగంగ పరిధిలో మూడు రిజర్వాయర్ల ద్వారా ఈ ఏడాది ఖరీఫ్‌కు 84,830 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించనున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలో 1,94,047 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల చొప్పున రూ.132.93 కోట్లు జమ చేశామన్నారు. ఐదెకరాల భూమి ఉన్న ఎస్సీ ఎస్టీ రైతులకు సూక్ష్మ పరికరాలను పూర్తిగా ఉచితంగా అందించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బిందు, తుంపర సేద్యాన్ని 13,500 హెక్టార్లు లక్ష్యంగా నిర్దేశించామన్నారు.

డిజిటల్ బోధన

మధ్యాహ్నభోజన పథక ద్వారా 2వేల పాఠశాలల్లో 1,19,230 మంది విద్యార్థులకు, 20 జూనియర్ కళాశాలల్లో 51,86మందికి భోజనం అందిస్తున్నామన్నారు. పీఏఎల్ ప్రోగ్రాం ద్వారా 24 పాఠశాలల్లో ఒక్కో పాఠశాలకు 30 ట్యాబ్‌లతో గణితం, తెలుగు, ఇంగ్లీషు పాఠ్యాంశాలను ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ ద్వారా బోధిస్తున్నామని తెలిపారు.

మొదటి స్మార్ట్ కిచెన్ కడపలో..

గండికోటను స్వదేశ్ దర్శన్ 2.0 పథకం ద్వారా విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈనెల 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా స్మార్ట్ కిచన్‌ను కడప ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో పీ4 ద్వారా 66,567 బంగారు కుటుబాలను దత్తత తీసుకుని రాష్ట్రంలో 4వస్థానంలో నిలిచామన్నారు. జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఈగల్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్, జేసీ అదితిసింగ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమరయోధుల కుటుంబాలకు సన్మానం

కడప క్రైం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినత్సోవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను మంత్రి ఫరూక్, కలెక్టరు శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్‌కుమార్, జేసీ అదితిసింగ్ ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దేశభక్తిగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రభుత్వ శకటాల ప్రదర్శన, డాగ్, ఫైర్‌విన్యాసాలు అబ్బురపరి చాయి. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న దాదాపు 329 మందికి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్‌క్రైం స్టాల్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. దీనిని పరిశీలించిన మంత్రికి ఎస్పీ అశోక్‌కుమార్, సీఐ మధుమల్లేశ్వరరెడ్డి సైబర్ నేరాలపై, డయల్ 112, ఎల్‌హెచ్‌ఎంఎస్ వినియోగం పై వివరించారు. కాగా.. వివిధ శాఖల శకటాల ప్రదర్శనలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేత్ర వాహనం అందరినీ ఆకట్టుకుంది. ఇందులో మినీ కమాండ్ కంట్రోల్ సెంటరు, 360 డిగ్రీల కోణాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఫైర్ విన్యాసాలు


ఆకట్టుకున్న దేవాదాయ శాఖ శకటం


ఉద్యాన శాఖ శకటం








పోలీసుల బైక్ విన్యాసం


పారిశుధ్య కార్మికులకు రక్షణ గొడుగులు


సమరయోధుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్, జేసీ


హాజరైన అధికారులు, తదితరులు

మహిళాసాధికారతే లక్ష్యంగా స్త్రీశక్తి

- ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన మంత్రి ఫరూక్

కడప మారుతీనగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీశక్తి పథకాన్ని ప్రారం భించారని రాష్ట్ర మంత్రి ఫరూక్ అన్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించారు. అందులో భాగంగా శుక్రవారం కడప నూతన గ్యారేజీలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం పథకాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు వీలుగా పల్లెవెలుగు, అల్ట్రా డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఆ మేరకు కడప రీజియన్ పరిధిలో ఆరు డిపోల్లో 616బస్సులకు గాను 462 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణం కోసం కేటాయించామన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థిక శక్తివంతులుగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ముందుచూపుతో సాగుతున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఎవరైనా మహిళల వద్ద డబ్బులు వసూలు చేస్తే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా పెన్షన్, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నక్యాంటీన్, ప్రస్తుతం స్త్రీ శక్తి పేరుతో మహళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం చంద్రబాబుకే సాధ్యమైందన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు మహిళల పట్ల గౌరవభావంతో విధులు నిర్వహించాలన్నారు. అనంతరం పల్లెవెలుగు బస్సుల్లో మహిళలను ఎక్కించి ఉచిత ప్రయాణ సౌకర్యానికి పచ్చజెండా ఊపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఆర్టీసీ కడప ఆర్ఎం పి. గోపాల్‌రెడ్డి, కడప డిపో మేనేజరు డిల్లీశ్వర్‌రావు, ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు పురుషోత్తం, ఏఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.


బద్వేలులో బస్సెక్కి ఉచిత టికెట్టు తీసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ


మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు


మహిళలతో పాటు బస్సెక్కి విజయ సంకేతం చూపుతున్న ఎమ్మెల్యే మాధవి

అదిగో పులి.. ఇదిగో తోక..


రైతులతో మాట్లాడుతున్న ఫారెస్టు రేంజర్

7

కడప ఎక్సైజ్ సీఐకి బెస్ట్ అవార్డ్

కడప క్రైం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం కేసుకు సంబంధించి నిందితులను అరెస్టు చేయడంలో బాగా పనిచేసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కడప స్టేషన్ సీఐ క్రిష్ణకుమార్ బెస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విజయవాడలోని డీజీ కార్యాలయంవద్ద స్వాతంత్ర్య దినోత్సవవేడుకల్లో భాగంగా డీజీ నిశాంత్‌కుమార్, డీఐజీ రాహుల్‌దేవ్‌శర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీమద్యం కేసులో ప్రధాన నిందితుడిని పక్క రాష్ట్రంలో అరెస్టు చేసి తీసుకువచ్చామని, తన పనితీరు గుర్తించి ఈ అవార్డు అందించడం సంతోషంగా ఉందన్నారు.


ఎక్సైజ్ డీజీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సీఐ క్రిష్ణకుమార్

నీటిగుండంలో యువకుడు గల్లంతు

అట్లూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): లంకమల అభయారణ్యంలోని లంకమల్లేశ్వరుని ఆలయం పక్కనే ఉన్న గుండంలో శుక్రవారం ఈత కొడుతూ మైదుకూరుకు చెందిన హబీబుల్లా(36) అనే యువకుడు గల్లంతయ్యాడని అట్లూరు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. ఆయన కథనం మేరకు.. మైదుకూరు చెందిన నలుగురు యువకులు లంకమలలోని గుండంలో ఈత కొడుతుండగా వారిలో హబీబుల్లా గల్లంతయ్యాడు. దీంతో మిగిలిన ముగ్గురు అతని ఆచూకీ కోసం నీటిగుండంలో గాలించినా అతని ఆచూకీ లభించలేదు. అక్కడ సెల్‌ఫోన్లు పనిచేయకపోవడంతో నందిపల్లె సమీపంలోకి వచ్చి టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోను చేసి చెప్పారు. వారిచ్చిన సమాచారంతో ఫైర్ సిబ్బంది, పోలీసు సిబ్బంది గుండం వద్దకు చేరుకుని యువకుడి కోసం గాలిపు చర్యలు చేపట్టారు. శుక్రవారం రాత్రి వరకు కూడా యువకుడి ఆచూకీ దొరకలేదు. కాగా.. గల్లంతైన హబీబుల్లా ఆటో మెకానిక్‌గా పనిచేసేవాడు.


యువకుడిని వెతికేందుకు వెళుతున్న పోలీస్, ఫైర్ సిబ్బంది

కడప జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందుకున్న జిల్లా అధికారులు



మంత్రి ఫరూఖ్, కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్, జేసీ అదితిసింగ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్‌వో విశ్వేశ్వరనాయుడు



ప్రకాశ్‌బాబు, అదనపు ఎస్పీ; ప్రకాశ్‌బాబు, అదనపు ఎస్పీ; జాన్‌ఇర్విన్, కడప ఆర్డీవో; సాయిశ్రీ, జమ్మలమడుగు ఆర్డీవో; చంద్రమోహన్, బద్వేలు ఆర్డీవో; వెంకటపతి, ఎస్‌డీ కలెక్టరు; మల్లికార్జున, దేవదాయశాఖ అధికారి; మనోజ్‌రెడ్డి, కమిషనరు, కడప; రాజ్యలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ; కిరణ్‌కుమార్, మెప్మా పీడీ; రంగస్వామి, రిమ్స్ అడ్మినిస్ట్రేటర్; ఓబులమ్మ, జడ్పీ సీఈవో



డాక్టర్ నాగరాజు, డీఎంహెచ్‌వో; పెంచలయ్య, రిమ్స్ సూపరింటెండెంట్; షంషుద్దీన్, విద్యాశాఖాధికారి; ధర్మారావు, అగ్నిమాపకశాఖ; విజయకుమార్, ఆగ్రోస్ మేనేజరు; సురేశ్‌కుమార్, ఎంప్లాయిమెంటు; ఆదిశేషారెడ్డి, డ్వామా పీడీ; సరస్వతి, సోషల్ వెల్ఫేర్ డీడీ; ఎం.రమణయ్య, సీపీఈఅండబ్ల్యుబీటీ ఈఈ; వెంకటేశ్వర్లు, కడప డీఎస్పీ; మురళీనాయక్, పులివెందుల డీఎస్పీ; భావన, ప్రొద్దుటూరు డీఎస్పీ; రాజేంద్రప్రసాద్, మైదుకూరు డీఎస్పీ; వెంకటేశ్వర్‌రావు, జమ్మలమడుగు డీఎస్పీ; బాలస్వామిరెడ్డి, మహిళా పీఎస్ డీఎస్పీ



సుధాకర్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ; అబ్దుల్‌కరీం, డీటీసీ డీఎస్పీ; నీలకంఠేశ్వర్‌రెడ్డి, ఎక్సైజ్ ఏసీ; వినయకుమార్‌రెడ్డి, డీటీసీ సీఐ; శివశంకరనాయక్, సీకేదిన్నె సీఐ; ఓబులేసు, చిన్నచౌకు సీఐ; బాబు, ఒంటిమిట్ట సీఐ; శివశంకర్, మైదుకూరు రూరల్ సీఐ; నరసింహారెడ్డి, ట్రాన్స్‌కో సీఐ; భాస్కర్‌రెడ్డి, ఎస్‌బీ సీఐ; వై.ప్రసాద్, ఎంవీఐ, కడప



ఉద్యానశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్, జేసీ

అన్నమయ్య జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందుకున్న జిల్లా అధికారులు



మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్‌వో మధుసూదన్‌రావు



సుబ్రహ్మణ్యం డీఈవో; నాగభూషణం టూరిజంశాఖ ఏడీ; ఖాదర్‌బాషా స్పోర్ట్స్ అండ్ అథారిటీ ఏడీ; సుభాషిణి ఉద్యానశాఖ ఈడీ; వెంకట్ ఇన్‌చార్జి సీపీవో; లక్ష్మీప్రసన్న ఏపీఎంఐపీ ఏడీ; త్యాగరాజు మార్కెటింగ్‌శాఖ ఏడీ; లక్ష్మీపతి జీఎస్‌డబ్ల్యువో; సత్యనారాయణ డీఆర్‌డీఏ పీడీ; కృష్ణకిశోర్ వికలాంగుల సంక్షేమశాఖ ఏడీ; ప్రసన్నకుమార్ ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ; కృష్ణమోహన్ రాయచోటి డీఎస్పీ; వెంకటచలపతి రాయచోటి అర్బన్ సీఐ



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న వివిధ పోలీసుశాఖ అధికారులు

సైనిక్ స్కూల్లో ఆకట్టుకున్న ప్రదర్శనలు



గౌరవ వందనం చేస్తున్న సైనిక్ స్కూల్ బాలికా క్యాడెట్‌లు

కలికిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక సైనిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల కవాతులు, గుర్రాలపై విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అఫిషియేటింగ్ ప్రిన్సిపాల్ వింగ్ కమాం డర్ సంజీవ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సందేశమిచ్చారు. విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన క్యాడెట్‌లను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఉత్తమ కవాతు బహుమతిని గోదావరి హౌస్ కైవశం చేసుకుంది. గత విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో కాక్ హౌస్ ట్రోఫీని పెన్నా, తుంగభద్ర హౌస్‌లు సంయుక్తంగా గెలుచుకున్నాయి. రాయచోటిలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్త ప్రదర్శనకు సైనిక్ స్కూల్ విద్యార్థులకు మంత్రి మెమెంటోలు అందజేశారు. జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను సత్కరించారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్ టెన్త్ మెరిట్ విద్యార్థులకు తిమ్మారెడ్డి మెమోరియల్ అవార్డులను విద్యార్థులు రంజిత్, చరణ్‌తేజ, సాయికిరణ్‌కు వరుసగా రూ.25, 15, 10 వేల వంతున అందజేశారు. మేడికుర్తి జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు విశ్రాంత వార్డెన్ రత్నశేఖర్‌రెడ్డి రూ.5 వేలు, 3వేలు, 1500 వేయి వంతున అందజేశారు.

జన్ సురక్ష పథకాలపై అవగాహన కల్పించాలి : జేసీ

కడప కలెక్టరేట్, జులై 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయిలో జన్ సురక్ష పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జన్ సురక్ష పథకాలకు సంబం ధించి జిల్లా వ్యాప్తంగా సెప్టెంబరు 30 వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ సురక్ష పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన, అటల్ పెన్సన్ యోజన పథకాలను ప్రజల్లోకి విస్తృతస్థాయిలో తీసుకెళ్లి నమోదు పక్రియను విజయవంతం చేయాలన్నారు. ఇందుకు తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని ఎల్డీఎం, అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఖాతాలు లేని కుటుంబాలను గుర్తించి ఖాతాలు తెరిపించాలన్నారు. జన్‌ధన్ బ్యాంకు ఖాతాల ఈకేవైసీ చేయని వారిని గుర్తించి అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆర్థిక అక్షరాశ్యతపై, ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్డీఏ, అర్బన్ పరిధిలో మెప్మాశాఖల ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళలను భాగస్వాములు చేయడం ద్వారా కార్యక్రమం ముందుకు తీసుకెళ్లేందుకు వీలుంటుందన్నారు. అవగాహన సదస్సుల్లో అటల్ పెన్షన్ యోజన ఖాతాలు తెరవడంపై దృష్టి సారించాలన్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల్లో బ్యాంకులు ప్రతి బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, లీడ్ బ్యాంకు మేనేజరు జనార్ధన్, నాబార్డు ఏజీఎం విజయవిహారీ, డీఆర్డీఏపీడీ రాజ్యలక్ష్మి, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

జడ్‌హెచ్‌డీసీ భూముల ఆక్రమణలపై చర్యలు

● పరిశీలించిన తహసీల్దార్ యామిని

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఓబులవారిపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిన్న ఓరంపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జడ్‌హెచ్‌డీసీ భూముల ఆక్రమణపై ఆంధ్రజ్యోతిలో ఆగస్టు 14న వెలువడిన వార్తకు స్పందించిన తహసీల్దారు యామిని పరిశీలించారు. ఆక్రమిత పొలాల వద్దకు సర్వేయర్, వీఆర్వో తో పాటు వెళ్లి ఆమె పరిశీలించారు. అలాగే భూ ఆక్రమణదారులను పిలిపించి విచారించారు. సంబంధిత రికార్డులను పరిశీలించి, అన్ని ఆధారాలతో సోమవారం కార్యాలయంలో కలవాలని సూచించారు. సక్రమమైన ఆధారాలు లేకపోతే ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సీకేదిన్నె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దిమడుగు వద్ద ద్విచక్ర వాహనాన్ని చెత్తవాహనం ఢీకొనడంతో షేక్ షామీర్ అనే వ్యక్తి మృతి చెందినట్లు చింతకొమ్మదిన్నె సీఐ శివశంకర్‌నాయక్ తెలిపారు. గువ్వలచెరువకు చెందిన షామీర్ కడపకు మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంలో వస్తుండగా మద్దిమడుగు డంపింగ్‌యార్డు వద్ద చెత్త వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి గాయపడటంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



అలిరెడ్డిపల్లె చుట్టుపక్కల పొలాల్లో పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది

అదిగో పులి.. ఇదిగో తోక...!

భయంభయంగా అలిరెడ్డిపల్లె రైతులు

వేంపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అదిగో చిరుత, ఇదిగో చిరుతలు ఉన్నాయంటూ అలిరెడ్డిపల్లె, వేంపల్లె రైతులు భయాందోళన చెందుతున్నారు. వేంపల్లె మండల పరిధిలోని పాపాఘ్ని నది అవతలున్న అలిరెడ్డిపల్లె సమీపంలోని ఎద్దలకొండ వెనుకవైపున అలిరెడ్డిపల్లె, వేంపల్లెకు చెందిన రైతులకు పొలాలు ఉన్నాయి. వెనుకాలే శేషాచల అడవులు ఉన్నాయి. కొద్దిరోజులుగా దూరంగా చిరుతలు కనిపిస్తున్నాయన్న అనుమానం రైతులకు ఉంది. గురువారం రాత్రి దూరంగా రెండు చిరుతలు కనిపించాయంటూ పలువురు భయానికి గురయ్యారు. ఈ విషయాన్ని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం, డీఆర్‌ఓ వెంకట సుబ్బయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే డీఆర్‌ఓ వెంక టసుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం శేషాచల అడవులలోని చుట్టుప క్కల గాలించారు. అక్కడున్న కాలిగుర్తులు బట్టి అవి చిరుతలు కావని, ఇతర జంతువులు ఉంటాయని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో చిరుతలు లేవని.. ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని రేంజర్ తెలిపారు. కొత్త జంతువులు ఏవైనా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

అర్ధరాత్రి వరకు బార్లకు అనుమతి ఇవ్వడం దారుణం



గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మహిళా సంఘాలు

ప్రొద్దుటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏపీని తాగుబోతుల రాష్ట్రంగా మార్చాలని చూస్తోందని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ, విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ ప్రభు త్వం అర్ధరాత్రి వరకు బార్లకు, బ్రాందీ షాపులకు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వడానికి నిరసనగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల మాన ప్రాణాలకు, కుటుంబాల విచ్ఛిన్నానికి దారి తీసే విధానాలు అవలంబిస్తూ మంచి ప్రభుత్వం అని ఎలా కితాబు ఇచ్చుకుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాలను పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌వీఎస్ కన్వీనర్ హరిత, మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మీదేవి, రెహనా, ఎస్సీ మహమూద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో కిటకిటలాడిన ఆర్టీసీ బస్సులు



జిల్లాలో ప్రారంభమైన స్త్రీశక్తి పథకం

కడప ఎర్రముక్కపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ బస్సులు కిటకిటలాడాయి. ఏ బస్సు చూసిన మహిళలతో నిండుకున్నాయి. బస్సుల్లో తొలిసారిగా ఉచితంగా ప్రయాణం చేస్తుండడంతో మహిళల్లో సంతోషం చెప్పనలివి కాదని చెప్పవచ్చు. స్త్రీశక్తి పథకం కింద శుక్రవారం (15వ తేదీ) మహిళలకు ఉచిత బస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాకు సంబంధించి కడప నగరంలో మంత్రి ఫరూక్, కడప ఎమ్మెల్యే మాధవి, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్, టీడీపీజిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కమలాపురంలో ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, ఆర్డీఓ జాన్ ఇర్విన్ ప్రారంభించారు. బద్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి రితీష్‌కుమార్, ఆర్డీఓ, ఆర్టీసీ డీఎం ప్రారంభించారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, జమ్మలమడుగులో బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి, మైదుకూరులో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, పులివెందులలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ప్రారంభించారు.

జిల్లాలో 462 పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులో బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జండర్లు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. తాము ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారమన్న గుర్తింపు కార్డులైన ఆధార్, ఓటర్, ప్రభుత్వం జారీచేసిన కార్డులు చూపిస్తే చాలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అయితే నాన్‌స్టాప్, అంతర్‌రాష్ట్ర, కాంట్రాక్ట్ క్యారేజ్, ప్యాకేజీ టూర్ బస్సుల్లో మాత్రం ఉచిత ప్రయాణాలు వర్తించవన్నారు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్‌లగ్జరీ, స్టార్‌లైన్, ఇంద్ర, ఏసీ బస్సుల్లో ఉచితం లేదు.

మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాలి



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న తుంగా రమణయ్య

కడప ఎర్రముక్కపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరంలో మహానుభావుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జేఎస్‌పీ నాయకులు తుంగా రమణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తనకార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం తెలిపారు. కార్యక్రమంలో విశ్వప్రగతి చిట్స్ సిబ్బంది, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమీర్‌బాబు ఆధ్వర్యంలో: కడపనగరం ఆలిండియా మిల్లి కౌన్సిల్ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేసివందన సమర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీనాయకులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణాష్టమి వేడుకల్లో బాలవికాస్ హైస్కూల్ విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ద్వారకానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని బాలవికాస్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాలవికాస్ విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికలు వేషధారణలో వచ్చి శ్రీకృష్ణుని భక్తిపాటలకు అత్యద్భుతంగా నాట్యం చేసి సందర్శకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామమునిరెడ్డి, మనోహర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, బాలవికాస్ పాఠశాల కరస్పాండెంట్ సుబ్బరాయుడు, డైరెక్టర్ గంగయ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.

ఘనంగా జెండా ఎగురవేత

చక్రాయపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. గండి క్షేత్రంలో ఆలయ సహాయ కమీషనర్ వెంకటసుబ్బయ్య, చైర్మన్ కావలికృష్ణతేజ, కల్లూరు వెంకటస్వామి జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రంతుబాష, తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ కుళాయమ్మ, ఎస్ఐ చంద్రశేఖర్, వైద్యశాల వద్ద డాక్టర్ వాణి, నాగులగుట్టపల్లె జనజాగృతి గ్రంథాలయం ఎదురుగా బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రారెడ్డి, గండి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సురేంద్రబాబు, తదితర ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద జెండా ఎగురవేశారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

వేంపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడు రంగుల జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ నరసింహులు, జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూల్, పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. వేంపల్లెలోని చైతన్య హైస్కూల్లో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఉషాకిరణ్ హైస్కూల్లో కరస్పాండెంట్ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. వేంపల్లె నారాయణ హైస్కూల్లో కరస్పాం డెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంతేగాక ట్రిపుల్‌ఐటీలో డైరెక్టర్ కుమారస్వామి గుప్త జండా ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతనిధి నర్రెడ్డి తులసిరెడ్డి జాతీయ జండా ఎగురవేశారు.

చెన్నూరు..: విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో పెరుగుతూ నైతికవిలువలు కలిగి ఉండాలని ఐఏఎస్‌కు ఎంపికైన చెన్నూరుకు చెందిన నేలటూరు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. స్థానిక సరస్వతి శిశు మందిర్‌లో జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షుడు జీవన్ భాస్కర్‌రెడ్డి, బీజేపీ నేతలు చదిపిరాళ్ల ప్రసాద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నిత్య పూజయ్య, పెడబల్లె సరోజమ్మ పాల్గొన్నారు. కాగా ఎంపీడీవో, రెవెన్యూ, పోలీసుస్టేషన్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో గంగాదేవి, ఎంఈవో గంగిరెడ్డి,టీడీపీ మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి,ఎంపీపీ సురేశ్‌యాదవ్, తహసీల్దారు సరస్వతి,సీఐ క్రిష్ణారెడ్డి, ఆకులచలపతి పాల్గొన్నారు.

వల్లూరు..: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తహసీల్దారు కార్యాల యంలో డిప్యూటీ తహసీల్దారు, ఎంపీడీవోఆఫీసు, పోలీసుస్టేషన్, మండల సహకార బ్యాంకు వద్ద అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. జెండా ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

పెండ్లిమర్రి ..: మండలలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలల్లో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొయిళ్లకాల్వ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో టీడీపీ నాయకుడు శ్రీనివాసుల రెడ్డి విద్యార్థులకు ప్లేట్లు, పుస్తకాలు,చాక్లెట్లు పంపిణీ చేశారు.

సింహాద్రిపురం..: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింహాద్రిపురంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వ వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా శాఖల మండల అధికారులు పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కడప రూరల్..: స్వాతంత్ర్య వేడుకలను జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని నిర్వహించారు. అనంతరం న్యాయవాదుల సంఘం కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా కోర్టుల జడ్జీలు, కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా ప్రజాపరిషత్‌శాఖలో జడ్పీ ఛైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి వైస్ ఛైర్మన్ పిట్టు బాలయ్య యాదవ్‌తో కలిసి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సి. ఓబులమ్మ, డీడీవో మైథిలి, ఏపీపీఆర్ ఎంఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు లంకా మల్లేశ్వర్‌రెడ్డి, పరిపాలనా విభాగం ఏవో భాస్కర్‌రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా అధికారి రాజ్యలక్ష్మి, ఆర్ డబ్ల్యూ ఎస్ఈ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎస్ఈ ఏడుకొండలు, జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో చంద్రానాయక్, పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో శారదమ్మ జాతీయజెండాను ఎరుగువేశారు.

కడప ఎన్టీఆర్ సర్కిల్..: ఎందరో వీరుల త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించిందని జిల్లాసహకారశాఖ అధికారి వెంకటసుబ్బయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్స వ సందర్భంగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కడప లోని డీసీఎంఎస్ కాంప్లెక్స్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజరు ఖాదర్‌వలి, ఏపీసీడ్స్ జిల్లా మేనేజరు సరపత్, సహకార, డీసీఎంఎస్, ఏపీ సీడ్స్, ఏపీ మార్క్‌ఫెడ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా జిల్లా అటవీ అధికారి వినీత్‌కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు.

కడప మారుతీనగర్..: దూదేకుల సంక్షేమ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నరాజ ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రముక్కపల్లెలో ఉన్న దూదేకుల భవన్‌లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటు రిటైర్డ్ డీఐజీ సులేమాన్ పలువురు ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కడప క్రైం..: కడప నగరం ఎర్రముక్కపల్లెలోని ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినత్సవ సందర్భంగా ఉదయం జాతీయ జెండాను ఎక్స్‌సర్వీస్‌మెన్ అధ్యక్షుడు దాసరి రమణయ్య ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎర్రముక్కపల్లె సర్కిల్‌లోని అమరజవాను సర్కిల్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు భక్తవత్సల్యారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పులివెందుల..: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో లతారెడ్డి గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందని మాజీ ఎమ్మెల్సీ పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కడప కలెక్టరేట్..: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలుఘనంగా జరిగాయి. డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్ కాంగ్రెస్ నేతలు సిరాద్దీన్, సుశీల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.కాగా జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి, ఉపాధ్యక్షులు నారాయణ, చలపతి, నాగేష్, సురేంద్ర పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్..: డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ జి.విశ్వనాథకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు. దిన్నెపాటి వికాస్‌పాఠశాలలో:కడప నగరం భగత్ సింగ్‌నగర్ దిన్నెపాటి బసిరెడ్డి వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ బసిరెడ్డి పతాకాన్ని ఎగురవేశారు.కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నా రు.

సీకేదిన్నె..: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలలో జెండాలు ఎగురవేశారు.మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

కడప సెవెన్ రోడ్స్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగిఉండాలని కడప ప్రభుత్వమెడికల్ కళాశాల (రిమ్స్) ప్రిన్సిపల్ డాక్టర్ టి.జమున సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.నరేష్‌కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్..: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పోలీస్‌స్టేషన్, మున్సిపల్ కార్యాలయం, జయమ్మ కాలనీలో ఉన్న నిరాశ్రయుల ఆశ్రమంలో జెండా ఎగురవేశారు. అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత (మెయిన్) పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.



వేంపల్లె..చైతన్య హైస్కూల్లో చిన్నారులతో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఉషాకిరణ్ హైస్కూల్లో కరస్పాండెంట్ రమణారెడ్డి, నారాయణ హైస్కూల్లో స్వాతంత్ర్య వేడుకల్లో కరస్పాండెంట్ నారాయణరెడ్డి



చెన్నూరు జాతీయ పతాకం ఎగురవేస్నున్న శ్రీకాంత్‌రెడ్డి



నందిమండలంలో త్రివర్ణ పతాకాలతో చిన్నారులు



మహనీయులకు నివాళులు అర్పిస్తున్న జిల్లా ప్రధాన జడ్జి యామిని



పులివెందులలో జెండా ఆవిష్కరిస్తున్న బీటెక్ రవి



జెండా ఎగురవేస్తున్న విజయజ్యోతి

ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ



టికెట్ అందిస్తున్న ఎమ్మెల్సీ

పులివెందుల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని పులివెందులలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ప్రారంభిం చారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్‌లో జండా ఊపి స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతర ఆయన ఆర్టీసీ బస్టాండ్ నుంచి కదిరిరోడ్డు వరకు మహిళలతో కలిసి ప్రయాణించారు. ఎమ్మెల్సీ స్వయంగా మహిళలకు ఫ్రీటికెట్ కొట్టి మహిళలకు అందించారు. ఘాట్ రోడ్లల్లో కూడా మహిళలకు ఉచిత బస్సులో అనుమతి లభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రామకృష్ణ, సూపరింటెండెంట్ కుళాయప్ప, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి, మైసూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుడికాల్వకు నీటి విడుదల నిలిపివేత

లింగాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) నుంచి లింగాల కుడికాల్వ నుంచి నీటి విడు దలను శుక్రవారం నీటి పారుదల శాఖ అధికారులు నిలిపివేశారు. రైతుల అవస రాల మేరకు నిర్ణయం తీసు కుంటామని వారు తెలి పారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 4.7టీఎంసీల నీరు నిల్వ ఉంది.

నేడు వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం

సింహాద్రిపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా సింహాద్రిపురం వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ఉదయం 8-30 గంటలకు వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 16న ఉదయం 5 గంటలకు రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, విశేష పూజలు ఉంటాయన్నారు. కల్యాణం అనంతరం తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

చింతలమడుగుపల్లె సొసైటీ అధ్యక్షుడుగా రామాంజనేయరెడ్డి

వేంపల్లె, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె మండలం చింతలమడుగుపల్లె సొసైటీ అధ్యక్షుడుగా టి.వెలమవారిపల్లెకు చెందిన ఎద్దుల రామాంజనేయరెడ్డిని నియమిస్తూ సహకార సంఘాల కమిషనర్ అహ్మద్ బాబు ఉత్తర్వులు జారీచేశారు. సభ్యులుగా తాళ్లపల్లెకు చెందిన గంగిరెడ్డి, అలిరెడ్డిపల్లెకు చెందిన వెంకటేశ్వర్లును నియమించారు. నియామక పత్రాన్ని అధ్యక్షుడు రామాంజనేయరెడ్డికి సొసైటీ కార్యదర్శి రామిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ మునిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నామా వేమకుమార్, ఎద్దుల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు



గురుకుల్ విద్యాపీఠ్‌లో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న పాఠశాల యాజమాన్యం, శాంతినికేతన్ స్కూల్లో చిన్నారులకు బహుమతులు అందిస్తున్న ఇలియాస్‌రెడ్డి, శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ శ్రీనివాసులు, సాయిబాబా హైస్కూల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీరామచంద్రారెడ్డి

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్య ఫలాలని వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ పేర్కొన్నారు. వైవీయూ పరిపాలన భవనం ఎదుట స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ప్రొఫెసర్ పద్మ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ శాఖ డైరెక్టర్ కె.సుబ్బారెడ్డి, హిందుస్థాన్ అండ్‌గైడ్స్‌తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది రీసెర్చ్ స్కాలర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల్ విద్యాపీఠ్‌స్కూల్లో: కడపనగరం ఎన్జీఓ కాలనీ గురుకుల్ విద్యాపీఠ్ పాఠశాలలో ఏవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వెంకటేశ్వర్లు, సీఈఓ ఎల్ వివేకానంద జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ డైరెక్టర్ వీరకుమారి, పల్లవి, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

శాంతినికేతన్ పాఠశాలలో : కడప నగరం శంకరాపురం శాంతినికేతన్ పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, పాఠశాల వ్యవస్థాపకుడు ఎస్.ఇలియాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో: కడప శివారు ప్రాంతం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఆ కళాశాల చైర్మన్ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజ పాల్గొన్నారు.

సాయిబాబా పాఠశాలలో: కడపలోని ఉక్కాయపల్లె సాయిబాబా పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా విద్యాసంస్థలవైస్ చైర్మన్ ఎంవీ సాయిసుధీర్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్ ఎంవీ శ్రీదేవి పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు.

పవన్ కాన్సెప్ట్ స్కూల్లో : కడపనగరం అక్కాయపల్లె శాస్త్రినగర్ పవన్ కాన్సెప్ట్ స్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో: కడప నగరం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే మాధవి, టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో: కడపలోని ఇంటాక్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ నుంచి ఎర్రముక్కపల్లె సర్కిల్ అమరవీరుల స్మారకస్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కడపచాప్టర్ కన్వీనర్ కె.చిన్నపరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, ఇంటాక్ ప్రతినిధులుపాల్గొన్నారు.



నాగార్జున ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో జెండా ఎగురవేస్తున్న డైరెక్టర్ శివప్రసాద్‌రెడ్డి



పవన్‌స్కూల్లో జెండా ఆవిష్కరిస్తున్న లెక్కల జోగిరామిరెడ్డి



జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

రేపు మెగా గ్రాండ్ స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి నమూనా పరీక్ష నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు సృజన్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కె.సృజన్‌కుమార్ తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు బ్యాంకు, రైల్వే, ఎస్ఎస్‌సీ, ఫారెస్టు, డీఎస్సీ ఉద్యోగాలపై పరీక్ష సిలబస్, ప్రామాణిక మెటీరియల్‌పై అవగాహన కోసం 17వ తేదీ ఉదయం 9 గంటలకు నమూనా పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్షలో ప్రతిభ కనపరిచినవారికి మొదటి బహుమతి రూ.3 వేలు, ఆరు నెలలపాటు నెలకు వెయ్యి రూపాయలు స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. ద్వితీయ బహుమతి రూ.2 వేలు, ఆరు నెలలపాటు నెలకు రూ.500 అందజేస్తామని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



బద్వేలుటౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో వెలసి ఉన్న కనకదుర్గాదేవి ఆలయంలో శ్రావణమాస శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు ప్రదీప్‌కుమార్‌శర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు. అనంతరం ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమిని పురష్కరించుకుని కృష్ణాలయంలో యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం వేణుగోపాలస్వామికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి 108 కలశాల పూజ, సుగంధద్రవ్యాలతో ప్రత్యేకంగా అలంకరించారు. లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, సుబ్రమణ్యేశ్వర, శ్రీకృష్ణ బీజాక్షర మూలమంత్ర హోమాలు, రాత్రి 12 గంటలకు చిన్నికృష్ణునికి ఊంజల్ సేవ నిర్వహించారు. శనివారం వేణుగోపాలస్వామికి విశేష పూజలు నిర్వహించనున్నారు.

ఘనంగా అష్టోత్తర శతకలశాభిషేకం

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పాత మార్కెట్‌లోని లలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర శతకలశాభిషేకం, తిరుప్పావడ సేవ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత రతనాల వేంకటేశ్వరస్వామి, స్వామివారి చెల్లెలు లలితాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి లక్ష్యం కావాలి

ప్రొద్దుటూరు , ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మెగా స్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా స్వాతంత్రం దినోత్సవం ను పురస్కరించుకోని ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్టుకోవాలని చిరు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కిదాసరి రామారావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రవీంద్ర స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు మురళీ, స్కూలు కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు



పోరుమామిళ్ల వెంగమాంబహైస్కూలులో స్వాతంత్ర్య వేడుకల్లో కరస్పాండెంట్ పుల్లప్పనాయుడు



జమ్మలమడుగులో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న ఆర్డీవో సాయిశ్రీ



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, నేతలు



పోరుమామిళ్లలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మేజరు పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్

జమ్మలమడుగు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం వాడ వాడలా ఘనంగా జరుపుకున్నారు. ఈసంద ర్భంగా జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శివమ్మ ఎగురవేసి గౌరవవందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ నిజమైన పాలన జరగాలంటే రాజకీయ స్వార్థం లేకుండా ప్రజలకు సేవలందించాలన్నారు. మున్సి పల్ ఛైర్‌పర్సన్ శివమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడి అమరులైన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు ముల్లాజానీ, సింగరయ్య, పోలీసు చంద్ర, కూటమి నాయకులు వంగల నాగేంద్రయాదవ్, నవనీశ్వరరెడ్డి, గుర్రం ప్రతాప్‌రెడ్డి, మహేంద్ర, గౌస్ అహమ్మద్, మెప్మా ఆర్పీలు, పాల్గొన్నారు. జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆర్డీవో సాయిశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవో, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. జమ్మలమడుగులోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.భార్గవి జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, సెక్రటరి మురళీధర్‌రెడ్డి న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలోని దానవులపాడు యేసుక్రీస్తు చర్చి వద్ద ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చదిపిరాళ్ల రమేష్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రభుదాసు, గోనం పాల్గొన్నారు.

అమరుల త్యాగాల ఫలం స్వాతంత్రం

ప్రొద్దుటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : అమ ర వీరుల త్యాగ ఫలం నేటి స్వాతంత్రం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నా రు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర వేడుకలను ఎమ్మెల్యే వరదరా జులరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసి అమర వీరులకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు వీఎస్ ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ జబివుల్లా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, కౌన్సిల్లరు పాల్గొన్నారు. కాగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవిచంద్రారెడ్డి, ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి వేడుకలు నిర్వహించారు.

మైదుకూరు రూరల్‌లో : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ స్థానిక రాయ ల్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన వంద అడు గుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మం డల తహసీల్దార్, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ, మున్సిపల్ కార్యాయాఆలతోపాటు సిండికేట్ బ్యాంకు పాఠశాలలు, కళాశాలల్లో జెండాను ఆవిష్కరించారు.

బద్వేలులో : స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కమి షనర్ నరసింహారెడ్డిలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట కార్యాలయ అధికారులు జాతీయజెండా ను ఎగురవేశారు. ఎస్ఆర్ఎన్‌బీ డిగ్రీ కళాశాల లో యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి వెంకటసుబ్బారెడిలు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఉదయ భాస్కర్ రాజు, అర్బన్ పోలీసుస్టేషన్‌లో సీఐ రాజగోపాల్ యాదవ్, జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడకలలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వైస్‌ఛైర్మన్ గోపాలస్వామి, సాయిక్రిష్ణ, అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొండాపురంలో: మండలంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గండికోట ప్రాజెక్టుపైన జాతీయజెండాను ఇరిగిషన్ సిబ్బంది ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గుర్రప్ప జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పంద్రా గస్టును పురస్కరించుకొని మాజీ ఆర్మీ ఉద్యోగి పీర్ల హాజీవలి ఆధ్వర్యంలో రక్తదాన, నేత్రదాన శిబిరం నిర్వహించారు. స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ(అనంతపురం) వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 52 మంది రక్తదా నం ఇచ్చినట్లు హాజీవలి తెలిపారు. అదేవిధంగా 86 నేత్రదానానికి అంగీకరం తెలిపారన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

అట్లూరులో: అట్లూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అట్లూరు తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సుబ్బలక్షుమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రామక్రిష్ణ జెండా ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

పోరుమామిళ్లలో: ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలమే నేడు మనమంతా స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని పోరుమామిళ్ల మేజరు పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ అన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలో ని మేజరు పంచాయతీ కార్యాలయంలో ఆయన జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓబులేసు, టీడీపీ నాయ కులు కనమర్లపూటి రామసుబ్బారావు, బాషా, ఇమాం హుసేన్, లక్ష్మణ్‌రావు, అతికారి రాజా, తోట వెంకటయ్య, రమణ, నరసింహులు పాల్గొన్నారు.కాగా వెంగమాంబ హైస్కూలులో పుల్లప్పనాయుడు జాతీయ జెండాను ఎగుర వేశారు. తహసీల్దారు కార్యాలయంలో చంద్రశేఖర్‌రెడ్డి, పోలీసుస్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి, రంగసముద్రంలో పుత్తారవిప్రకాశ్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

బ్రహ్మంగారిమఠంలో: స్థానిక ఎంపీడీవో కా ర్యాలయంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు జాన్సన్, సొసైటీ కార్యాలయంలో ఛైర్మన్ సాంబశివారెడ్డి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ శివప్రసాద్, అలాగే పదో తరగతి ఉత్తమమార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ లక్షిదేవి మండల టీడీపీ అధ్యక్షు డు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, చిలమల నారాయణ చేతులమీదు నగదు అందించారు.

ఎర్రగుంట్లలో: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో శుక్రవారం ఉదయం మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు. తహసీల్దార్, ఎంపిడీవో, పోలీసు స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. బాలుర జడ్పీ హైస్కూల్‌లో దాతలు మంచి మార్కులు సాధించిన వారికి బహుమతులను అందజేశారు.

పెద్దముడియంలో: స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా మండలంలో మువ్వన్నెల జాతీయ జెండా శుక్రవారం రెపరెపలాడింది. తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు నరసింహులు, పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సుబ్బారావు సిబ్బందితో కలిసి పతాకావిష్కరణ చేశారు. గుండ్లకుంట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బోడితిప్పనపల్లె గ్రామస్థుడు ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న దస్తగిరిరెడ్డి నగదును పంపిణీ చేశారు.

రాజుపాలెంలో: స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వమించారు. తహసీల్దారు కార్యాలయంలో డీటీ మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎస్‌పి నారాయణరెడ్డి, పోలీసుస్టేషన్‌లోఎస్ఐ కత్తి వెంకటరమణ, పి.టంగుటూరు సొసైటీలో ఛైర్మన్ మానికింద ఖాదర్‌బాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ముద్దనూరులో:మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల పై జాతీయ పతాకం రెపరెపలాడింది. తహసీల్దారు కార్యాలయం వద్ద డీటీ వరదకిశోర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడీ రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం,ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు.

చాపాడులో: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసీల్దారు రమాకుమారి, ఎంపీపీ లక్షుమయ్య, ఎంఈవోలు రవిశంకర్, వంశీకృష్ణ, సీడీపీవో ముంతాజ్‌బేగం, ఎంపీడీవో వీరకిశోర్, ఎస్ఐ చిన్నపెద్దయ్య, జాతీయ జెండాలను ఎగురవేశారు. చాపాడులోని తెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాదుకు చెందిన ప్రణీత గ్రూప్ అధ్యక్షుడు నరేంద్ర ఈ ఏడాది మార్చిలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలం ఫస్ట్ వచ్చిన అమృత అనే బాలికకు లక్ష రూపాయలు, రెండవస్థానం పొందిన ఇంద్రసేనుడుకు రూ.30 వేలు, జాహ్నవికి రూ.20 వేలు వితరణగా చెక్కులు ఇచ్చారు. ఆయుర్వేద ఆస్పత్రి డాక్టర్ రవికుమార్ విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున నగదును ఇచ్చారు.

గోపవరంలో:గోపవరం తహసీల్దారు కార్యాల య ఆవరణలో తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి జాతీ య జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి, బద్వేలు రూరల్ పోలీసుస్టేషనులో రూరల్ ఇన్‌స్పెక్టరు నాగభూషణం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బందికి రివార్డునం దించారు.

మైలవరంలో: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిదులు ఘనంగా నిర్వహించారు. వద్దిరాల సొసైటీ బ్యాంకులో ఆశాఖ ఛైర్మన్ కొండయ్య, బెస్తవేముల ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాసులు, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయం, పోలీసు స్టేషన్లలో అధికారులు జెండా ఎగురవేశారు. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనాల శివనారాయణ మైలవరంలో జాతీయ జెండాను ఎగురవేశారు.

దువ్వూరులో: దువ్వూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు, ఎంపీడీవో, పోలీసుస్టేషన్ ఆయా కార్యాలయాల వద్ద సంజీవరెడ్డి, రామకృష్ణయ్య, వినోద్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల వద్దనున్న మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు స్థానికులు పూలదండలు వేసి వారిని స్మరించుకున్నారు.

ఖాజీపేటలో: ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య సమర యోధులను ఆదర్శంగా తీసుకోవాలని సీఐ మోహన్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని పోలీసు స్టేషన్‌లో సీఐ మోహన్, తహసీల్దారు కార్యాలయంలో ఏవీ రవణమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో దివిజా సంపతి, కేవీబీవీలో భార్గవి, ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్వాడీ సెంటర్లలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కాశినాయనలో: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వెంకటసుబ్బయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మైథిలీరెడ్డి, ,సహకార కార్యాలయంలో ఛైర్మన్ బంగారు గురివిరెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరించారు.

సీఎం సహాయనిధి ఓ వరం

మైదుకూరు రూరల్, ఆగస్ట్ 15(ఆంధ్ర జ్యోతి): ప్రమాద సమయంలో వ్యాధుల బారినపడి ఆసుపత్రుల చుట్టూ తిరిగి లక్షల రూపాయలను ఖర్చు చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ ఒక వరం లాంటి దని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొ న్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు లోని టీడీపీ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయనిధి 12 మంది బాధి తులకు సుమారు రూ.25 లక్షల 50 వేల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

మాజీ సైనికులకు ఘన సన్మానం

దువ్వూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దువ్వూరులో శుక్రవారం మాజీ సైనికులు రామచంద్రుడు, హరికృష్ణ, కంభగిరి, జయకృష్ణలను ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశానికి మించిన సేవ లేదని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రమణయ్యనాయుడు, జయచంద్రారెడ్డి, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



జమ్మలమడుగులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్నికలకు ముందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీశక్తి పథకాన్ని శుక్రవారం సాయంత్రం జమ్మలమడుగులో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి దంపతులు, కూటమి నాయకులు బస్సులో జమ్మలమడుగు-తిరుపతి ప్రయాణించే ప్రయాణికులకు ఉచిత టిక్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి ఆర్టీసీ డిపో మొత్తం 36 బస్సులు ఏర్పాటు చేసిందని ఇందులో 24 పల్లె వెలుగు, 12 ఎక్స్‌ప్రెస్ బస్సులను మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ, వంగల నాగేంద్రయాదవ్, తదితర నేతలు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకంను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



స్త్రీశక్తి పథకంను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన స్త్రీశక్తి పథకాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ 6 పథకాల హామీలో భాగంగా ఈ పథకం అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పథకంతో మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. ఆర్టీసీ డీఎం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు డిపో నుంచి 76 పల్లె వెలుగు, 4 అల్ట్రా పల్లె వెలుగు, 25 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను అందుబాటులో ఉంచామన్నారు. మహిళలు ప్రయాణించే సమయంలో ఒరిజినల్ ఆధార్‌కార్డు, మొబైల్‌లో అయితే డిజిటల్ ఐడెంటిటీ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, వార్డు మెంబర్ సాబీర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చంద్రబాబు భేష్



జెండా ఊపి ఉచితబస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

మైదుకూరు రూరల్, ఆగస్ట్ 15(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి ఉన్న సంక్షేమ పథకాలు అమలుచేయడంలో సీఎం చంద్రబాబు నాయుడు భేష్ అని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టాండ్ నందు గురువారం సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ప్రయానించడానికి పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు,ఎక్స్‌ప్రెస్,సిటీ ఆర్డనరీ బస్సులలో అవకాశం కల్పిస్తు న్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ఉచిత బస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మహిళలతో బ్రహ్మంగారిమఠంకు బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు,మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏపీ రవీంద్ర,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెం బర్లు యాపరాల చిన్న,మోపూరి మెంకటరమణ, టీడీపీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు ధనపాల జగన్,మిల్లు శ్రీను, ఆర్ శ్రీనివాసులు, కటారి కృష్ణ,అన్నవరం సుధాకర్‌రెడ్డి,లక్ష్మిరెడ్డి,రమణారెడ్డి,సుబ్బారెడ్డి,పుట్టా ప్రభాకర్‌యాదవ్,బండి అమర్‌నాధ్,తుపాకుల రమణ,భూమిరెడ్డి ప్రసాద్,,కౌన్సిలర్ ధనపాల భారతి,మెప్మా అధికారి కెజియా డిపో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్‌రెడ్డి

బద్వేలుటౌన్/రూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. అందులో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మహిళలతో కలసి బస్సులో ప్రయాణించారు. నేరుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన లక్ష్మీపాలెంలో కళ్యాణ వేంకటేశ్వరస్వామి మహిళలతో కలసి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రమోహన్, డీసీసీబీ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జి రమేశ్‌కుమార్, ప్రతాప్‌కుమార్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు జంహంగీర్‌బాషా, బీజేపీ నాయకులు బొజ్జ రోశన్న, కుప్పాల నరసింహులు, సుధాకర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు సుధారాణి, నియోజకవర్గ అధ్యక్షురాలు లక్ష్మిదేవి, కౌన్సిలర్ మిత్తికాయల సునీతయాదవ్, టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.